ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 302-L (RS)**

**Code No. : 302-L (RS)**

**ಶಿಕ್ಷಣ**

**EDUCATION**

# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ

# INTRODUCTION TO BASIC CONCEPTS

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

(Telugu Versions)

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**

**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 06. 06. 2017 ]

Date : 06. 06. 2017 ]

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. ప్రపంచంయొక్క స్వరూపం గురించి అపారమైన నమ్మకాలు మరియు విలువల వ్యవస్థను ఇలా అంటారు

   (A) తత్వము (B) తత్వజ్ఞానము

   (C) ధ్యేయము (D) పాఠ్యక్రమం / విషయాంశం

2. వివిధ రకాల జ్ఞానములకు సంబంధించి కింది ఏ నిర్వచనం/నాలు సరైనది/వి ?

   I. భావనల జ్ఞానం అనగా మన జీవనాన్ని కొనసాగించుటకు అవసరమగు నైపుణ్యాలను నేర్చుకొనుట సంబంధించినది.

   II. మెటకాగ్నిటివ్ జ్ఞానం అనగా మనయొక్క అవగాహనలను గురించి తెలుకొనుటకు సంబంధించినది.

   III. విధానాత్మక జ్ఞానం అనగా ఒక 'విషయాంశం'యొక్క ప్రాథమిక భావనల మరియు తత్వాలను గ్రహించుట.

   *వీటిలో :*

   (A) I మరియు II (B) II మరియు III

   (C) II మాత్రమే (D) IV మాత్రమే

3. ఒక ఉపయోగకరమైన మరియు పరిణామకారి విద్య
   (A) శిశువుయొక్క భౌతిక మరియు సాంస్కృతిక పరిసరంలో వేరూరివుండేది
   (B) పోషకులు, ఉపాధ్యాయులు మరియు సమాజాల అన్యోన్య క్రియలద్వారా పోషించబడునది
   (C) పిల్లల్లో జీవితంగూర్చి అవగాహన కల్పించుట మరియు వాటిని గదించు సామర్థ్యం పెంపొందించుట
   (D) పైవన్నియూ
4. కింది వాటిలో ఏది భారతదేశం పిల్లలకు ప్రాథమిక హక్కులు కల్పించుటలో తన నిబద్ధతను కనబరచినది అని సూచించును ?
   (A) శిశు మరణాల సంఖ్య తగ్గడం
   (B) జనన సంఖ్య పెరుగుట
   (C) భారతదేశం ప్రపంచంలో ఎక్కువ శాతం బాలకార్మికులను గల్గియుండుట
   (D) భారతదేశంలో 65% ఆడపిల్లలు, 18 సంIIలకే పెళ్ళిచేసుకుంటున్నారు
5. ఒక శిశువు స్లైడ్‌లు, చిత్రపటములు, కరపత్రాలు, పవర్‌పాయింట్ స్లైడ్‌లు మరియు నమూనాల ద్వారా అభ్యసించడానికి ప్రాముఖ్యత నిచ్చును. ( VARK ) నకు సంబంధించి, శిశువు
   (A) వీక్షణా అభ్యసనార్థి
   (B) స్పర్శ అభ్యసనార్థి
   (C) వినికిడి అభ్యసనార్థి
   (D) రాత మరియు పఠన అభ్యసనార్థి
6. ఒక శిశువు చిత్రపటాన్ని గీయుచున్నది మరియు బంకమట్టితో నమూనాను తయారుచేయుచున్నది. కిందివాటిలో ఈపని దేనికి సరైన ఉదాహరణ
   (A) శారీరిక ఆట
   (B) యుక్తియుతమైన ఆట
   (C) వ్యక్తీకరణ ఆట
   (D) చిహ్నమైన ఆట
7. దగ్గరి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ప్రవేశం కల్పించడాన్ని తప్పనిసరి చేయుటయొక్క ప్రముఖ లక్ష్యం ఏమిటంటే ?
   (A) మన పాఠశాల వ్యవస్థలో శ్రేణీకృత స్వరూపాన్ని తగ్గించుట
   (B) ఆంగ్ల మాధ్యమ బడులలో పిల్లలు చదువుటునేటట్లు చేయుట
   (C) అభ్యసనలో వైవిధ్యతను తీసుకురావడం
   (D) ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుట
8. విశ్లేషణాత్మక తెలివి అనగా
   (A) క్రొత్త అనుభవాలతో నిభాయించుట
   (B) సన్నివేశానికి పొందికచేసుకొనుట
   (C) అమూర్తముగా ఆలోచించు సామర్థ్యం
   (D) సంక్లిష్ట సన్నివేశాలను నిభాయించుట

9. సాధనా పరీక్షకు ఒక ఉదాహరణం
   (A) కొత్త విధానంలో నమూనాను తయారుచేయుట
   (B) పోర్టుఫోలియోలు
   (C) పఠన నమోదు పుస్తకం రాయుట
   (D) ఒలంపియాడ్‌లు

10. 6-14 సం॥లోపు వయస్సుగల పిల్లలకు విద్య ఒక ప్రాథమిక హక్కు అని ప్రతిపాదించిన చట్టము
   (A) రాజ్యాంగపు ప్రకరణము 256, 7వ షెడ్యూల్
   (B) 76వ సవరణ చట్టం
   (C) విద్యాహక్కు చట్టం 2009
   (D) ప్రకరణము 15

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. ఉపాధ్యాయులైన తరువాత ఒక వృత్తిపరమై ఉపాధ్యాయుడగుటకు మిమ్మల్ని మీరు ఎలా సంస్కరించుకుని ఎదుగుతారు ?

12. 'వివిధ కుటుంబాల పరిసరం నుండి వచ్చిన పిల్లలు ఇతరులతో అన్యోన్యంగా మెలుగుటలో భిన్నత్వం కనబడును' విశ్లేషించండి.

13. స్వీయ మూల్యాంకనంయొక్క ప్రాముఖ్యత ఏమిటి ?

14. బహువర్గ బోధనయొక్క నాలుగు తత్వాలను తెల్పండి.

15. అతి ప్రతిభాపాటవాలుగల పిల్లల నాలుగు గుణలక్షణాలను పట్టీచేయండి.

16. సమన్వయమైన పాఠ్యప్రణాళికను తయారుచేయునపుడు మీరు గుర్తుంచుకోవాల్సిన నాలుగు అంశాలను రాయండి.

17. రిజర్వేషన్ పాలసియొక్క ఏవేని రెండు లాభాలను వివరించండి.

18. విషయాంశం (కరికులమ్) యొక్క ఏవేని రెండు ప్రాముఖ్యతలను రాయండి.

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి (a) లేదా (b) కి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) ఐడెంటికి అనునది ఒకే సమయంలో మనిషియొక్క రెండు ఉద్దేశాలగు 'కలియుటయొక్క అవసరం' మరియు 'ప్రత్యేకంగా కన్పించునట్టి అవసరం'లను కలిగియున్నది. ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

   b) పాఠశాల పరిసరంలో సామాజీకరణపు ప్రముఖ అంశం అనగా ఉపాధ్యాయ-విద్యార్థి మధ్య సత్ సంబంధం. ఈ నిర్వచనాన్ని వివరించండి.

20. a) వైవిధ్యమయాన్ని ఒక సమన్వయ తరగతిలో సమన్య అని అనుకోవడంకంటె, సంపన్మూలంగా ఉపయోగించుకోవాలి. మీ జవాబును ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

b) అతి ప్రతిభావంత విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిగా సమన్వయ విద్యను మీరెలా మలచుకోగలరు ? మీ జవాబును వివరించండి.

21. a) కౌమార లేదా యౌవన దశ ఒత్తిళ్ళు మరియు క్షోభతో కూడిన దశ. వివరించండి.

*లేదా*

b) అభ్యసన ఒక ప్రక్రియ మరియు ఉత్పాదన లేదా ఉత్పన్నం. వివరించండి.

22. a) మీ తరంగతిలో బాలురు, బాలికల నడుమ లింగభావనను గూర్చి జ్ఞానాన్ని ఎలా పెంపొందించగలరు ?

*లేదా*

b) సమన్వయమునకు గల భౌతిక అడ్డంకులను పరిహరించుటకు మీరు అనుసరించెడి ఐదు చర్యలను పట్టీచేయండి.

23. a) 'వేర్వేరు విద్యార్థులు వేర్వేరు అభ్యసనావేగాన్ని కల్గివుంటారు.' ఈ సందర్భంలో జాగ్రతమైన లేదా భద్రమైన ప్రణాళికయొక్క పాత్రను విశ్లేషించండి.

*లేదా*

b) పిల్లల వ్యక్తిత్వపు విభిన్న ప్రకారాల అభివృద్ధిలో క్రీడల పాత్రను విశ్లేషించండి.

24. a) దేశ పౌరుల రెండు ప్రాథమిక కర్తవ్యాలను తెల్పండి. ఒక ఉపాధ్యాయుడిగా విద్యార్థుల మనస్సులో ఈ కర్తవ్యాలను మీరెట్లు స్థిరపరచగలరు ?

*లేదా*

b) సమానతా విలువలను పాటంచెడి తరగతిని అధ్యాపకులుగా మీరెట్లు సృష్టించెదరు ?

25. a) 'పాఠశాల ప్రతి విద్యార్థికి నిర్మాణాత్మక విద్యా అనుభవాలను కల్పించెడి నియత ప్రక్రియ.' ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

b) 'పాఠశాల ప్రక్రియలో ఉపాధ్యాయులు ప్రముఖమైన కొక్కి ( Link ) మరియు వారు స్వీయావలోకన వృత్తిపరతగల్గిన వారెవ్వుండాలి.' సమర్థించండి.

26. a) విద్యలో సామాజికశాస్త్రపు వ్యాప్తియొక్క ఐదు అంశాలను వివరించండి.

*లేదా*

b) అభ్యసనం ప్రాథమికంగా ఒక సామాజిక ప్రక్రియ. వివరించండి.